# ఆలోచనల రూపకర్తలుగా డీపీఎస్ విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న యాజమాన్యం

ధర్మసాగర్: ప్రతిష్టాత్మక ఆలోచనల రూపకర్తలుగా ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు నిలిచినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది. విద్యార్థులలోని ఆలోచన శక్తికి పదునుపెట్టి వారిలోని సృజనాత్మకతను వెలికి తీసే ఉద్దేశంతో సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్(సీబీఎస్ఈ) మేనేజ్ మెంట్, ఎంటర్ ప్రెన్యూర్ షిప్ అండ్ ప్రొఫెషనల్ స్కిల్ కౌన్సిల్(ఎంఈపీఎస్సీ)సంయుక్తంగా ఏర్పాటు చేసిన పోటీ యూత్ ఐడియాథాన్ విద్యార్థులు తమ వినూత్న ఆలోచనలను ఆవిష్కరించారు. ఈ పోటీలో దాదాపు 5000 పాఠశాలల నుంచి రెండు లక్షల మంది విద్యార్థులు 62 వేల జట్లుగా పాల్గొని వారి వినూత్నమైన ఆలోచన లను సమర్పించారు. ఈ పోటీలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ మొదటి 25 పాఠశాలలో ఒకటిగా నిలవడమే కాకుండా నలుగురు విద్యార్థుల వినూత్న ఆలోచనలు ఎంపికయినట్లు వెల్లడించారు. దేశవ్యాప్తంగా ఎంపిక చేయబడిన 25 ఆలోచనలలో తమ విద్యార్థులు ఉండడం గర్వకారణమని పాఠశాల యాజమాన్యం తెలిపింది. దక్షిణ భారత దేశం నుంచి కేవలం నాలుగు పాఠశాలలు మాత్రమే ఎంపిక కాగా అందులో రెండు తెలుగు రాష్ట్రాల నుంచి డీపీఎస్ ఒక్కటే ఎంపికయినట్లు వెల్లడించారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంఈసీ చదువుతున్న జి స్వేహని నాయక్, కె రాజరాజేశ్వరి, డి రాఘవ్ దూత్, ఇంటర్ రెండవ సంవత్సరం ఎంఈసీ చదువుతున్న ఆర్ రోహిత్ వినూత్న ఆలోచనలకు రూపకర్తలని యతిరాజుల సంపత్ వీరికి మార్గదర్శకత్వం వహించారని తెలిపారు. విజేతలు, గురువులను పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అభినందించారు.

సాక్షి
Fri, 14 October 2022
https://epaper.sakshi.com/c/70518889